www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 3, ఏప్రిల్ 2025

పేజీలు: 04



# భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి
- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 02:

బుధవారం రాయపర్తి మండలంలోని ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. తదనంతరం పాదయాత్ర కాట్రపల్లి గ్రామం నుండి భురహాన్‌పల్లి వరకు కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ మిగతా 2లో..





# సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది

- రేషన్ బియ్యం పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వ తీరిలా ఉంది
- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి
- ప్రతి రేషన్ షాప్ వద్ద మోడీ ఫోటో పెట్టాలి అని డిమాండ్

2వ పేజీలో..

# బాబోయ్.. పెబ్బేరు పోలీస్ స్టేషన్




- ఎస్సైలకు సన్మానాలతో ఆహ్వానం..
- కొన్నాళ్ల తర్వాత రాత్రికి రాత్రే పనిష్మెంట్‌లతో పలాయనం
- వాస్తు దోషమా.. స్మశాన ఫలితమా?
- సోషల్ మీడియా వేదికగా పెబ్బేరులో జోరుగా ట్రోలింగ్స్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఏప్రిల్ 2:

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు పోలీసు స్టేషన్ ఇటీవల హాట్ టాపిక్‌గా మారుతోంది. రెవెన్యూ పరంగా కానీ, జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో పెబ్బేరు పోలీసు స్టేషన్‌కు మంచి డిమాండ్ ఉంది. ఏ ఒక్క ఎస్ఐ అయినా పెబ్బేరు పోలీసు స్టేషన్ బాధ్యతలు చేపట్టేందుకు ఎంతో ఆసక్తి మిగతా 2లో..







# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి..)

పాదయాత్ర “భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం” అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా “జై బాపు, జై భీమ్” కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బాబోయ్ పెబ్బేరు పోలీస్ స్టేషన్

(మొదటిపేజీ తరువాయి..)

చూపుతుంటారు. కానీ ఈ మధ్యకాలంలో పెబ్బేరు పోలీస్ స్టేషన్ అంటేనే బాబోయ్ అంటూ హడలెత్తిపోతున్నారు. సుమారు మూడు దశాబ్దాల పైనుంచి ఏ అధికారి ఇక్కడికి వచ్చినా అవినీతి ఆరోపణలు, రాజకీయ జోక్యం, వ్యక్తిగత ఆదాయ మార్గాలు, ఫలానా వర్గానికే మద్దతుదారుడనే ముద్రతో విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటూ ఇక్కడి నుంచి బదిలీ అవుతున్నారు. ఇదే క్రమంలో సోషల్ మీడియాలో గత రెండు మూడు రోజులుగా పెబ్బేరు పోలీసు స్టేషన్ కు ఏమైందని, ఏ అధికారి వచ్చినా ఆరోపణలు, విమర్శలు తప్పడం లేదంటూ వాస్తు దోషమా.. పురాతన స్మశానానికి దగ్గరగా ఉండడమే కారణమా అంటూ వాట్సాప్ గ్రూపుల్లో ట్రోల్ చేస్తున్నారు. 1998లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు వీపనగండ్ల మండలం తూముకుంట దగ్గర నక్సల్స్ మందు పాతర పేల్చిన దుర్ఘటనలో ప్రాణాలర్పించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ స్టేషన్‌ను ఏదో పట్టి పీడిస్తోందని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెబ్బేరు పోలీసు స్టేషన్ కు ఎంతో ఆసక్తిగా వచ్చిన ఎస్సై లకు వచ్చిన కొత్తలో స్థానికులు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఎంతో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానాలు చేస్తారు. ఆ తర్వాత కొన్నాళ్ళకి అవినీతి ఆరోపణలు, రాజకీయ జోక్యాలతో రాత్రికి రాత్రే ఎవరికీ చెప్పా పెట్టకుండా పనిష్మెంట్ తో వెళ్లిపోవడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఏ ఒక్క ఎస్సై బాధ్యతలు చేపట్టిన ఏడాది గడవకముందే బదిలీపై వెళ్లిపోతుండడంతో ఇటీవల మరింత చర్చకు దారి తీస్తోంది. నిన్న మొన్నటి వరకు ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఓ అధికారిపై తీవ్రస్థాయిలో వాస్తవికతను తెలిపేలా వరుస కథనాలు రావడంతో పాటు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సైతం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, రాష్ట్ర డిజిపి జితేందర్ లకు ఫిర్యాదులు చేయడంతో సదరు అధికారిని జిల్లా పోలీసు కార్యాలయంలో వేకెన్సీ రిజర్వులో ఉంచారు. దీంతో పెబ్బేరు పోలీసు స్టేషన్ అంటేనే జిల్లా పోలీసు శాఖ, పెబ్బేరు ప్రజలు చర్చించుకుంటున్న తరుణంలో పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డికి పెబ్బేరు పోలీసు స్టేషన్ ఎస్ఐగా పోస్టింగ్ ఇచ్చారు. పెద్దమందడి పోలీసు స్టేషన్ కు ముందు జిల్లా కేంద్రంలో పట్టణ ఎస్సైగా పనిచేసిన సమర్థత పెబ్బేరు ఎస్సై గా రాణించేందుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయం పలువురు పెబ్బేరు వాసులు వ్యక్తం చేస్తున్నారు.










## సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది..

**సంగారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్ స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-ఏప్రిల్ 2:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులో సన్న బియ్యం ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈరోజు భారతి నగర్ డివిజన్లోని బిహెచ్ఇఎల్ యందు రేషన్ షాపు పరిశీలన చేశారు. రాష్ట్రంలో రేషన్ షాప్ లో ఇస్తున్న ప్రతి మనిషికి 6 కేజీలు ఇస్తున్న సందర్భంలో కేంద్రం వాటా 5కేజీల బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ ఇస్తున్నారు అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది చారడు ప్రచారం బారెడు అన్నట్టు ఉంది అని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకంలో ప్రతి రేషన్ దుకాణం వద్ద నరేంద్ర మోడీ చిత్రపటం ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ అని నినాదంతో ప్రజలందరికీ ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గోదాముల్లో గోన సంచి బరువును కూడా కలిపి డీలర్లకు ఇవ్వడం జరుగుతుందని ఆ విధంగా ఇవ్వడం వల్ల ప్రతి రేషన్ డీలర్లు కేజీ నుండి రెండు కేజీల వరకు నష్టపోవాల్సి వస్తుందని దీనిని కూడా సరిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్, పటాన్చెరు నియోజకవర్గం లోని వివిధ మండలాల అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, వీరేష్, ఆనంద్, మరియు కార్యకర్తలు కృష్ణారెడ్డి, కృష్ణ మూర్తి చారి, యాదగిరి, రాజు రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం

### -నియోజకవర్గంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సన్న బియ్యం పథకం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని ఖిల్లా గణపురం, పెద్దమందడి, వనపర్తి పట్టణం, గోపాల్పేట, పెబ్బేరు మండలాల్లోని జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్థానిక తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుత ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని అన్నారు. దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు.



ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ . 5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారు.రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.



## అల్వాలలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రికెట్ క్రీడా పోటీలు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వారదులవుతాయని ప్రతి ఒక్కరు గెలుపోటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి.రవి

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 02

జిల్లాకు నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వచ్చిన డాక్టర్ బి రవి బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ముందంజలో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మాచారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, మాస్ మీడియా సెక్షన్ అధికారులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, ఎన్ హెచ్ ఎం సిబ్బంది ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి,డాక్టర్ ప్రమీల,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్,శ్రవణ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ , జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన బాంధవ్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



### -గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస గౌడ్.
### -వనపర్తి లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బహుజన బాంధవ్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ అన్నారు. బుధవారం పాపన్న గౌడ్ 315వ, వర్ధంతి వేడుకలను పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ బహుజన చక్రవర్తిగా పేరు పొందిన పాపన్న గౌడ్ నిజాం పాలకులు, మొగల్ చక్రవర్తులను తరిమికొట్టిన ఘన చరిత్ర అని గుర్తు చేశారు. తెలంగాణలో పాపన్న గౌడ్ జయించిన కోటలను చెక్కుచెదరకుండా కాపాడుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. వనపర్తి లో ఏర్పాటుచేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను త్వరలోనే చేపడతామని శ్రీనివాస గౌడ్ అన్నారు.

కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, గౌడ సంఘం నేతలు రామస్వామి గౌడ్, సురేష్ గౌడ్, కృపానందం గౌడ్, జనార్దన్ గౌడ్, మధుసూదన్ గౌడ్, నాగరాజు గౌడ్, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పార్థసారథి గౌడ్, బిజెపి నాయకులు అక్కల రామన్ గౌడ్, గుమ్మడం శ్రీనివాస్ గౌడ్, కోళ్ల వెంకటేష్, గంధం నాగరాజు, ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారిణికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి మండలం అనకాయపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన కబడ్డీ క్రీడాకారిణి ఇస్లావత్ అనూషను ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘన సన్మానం చేశారు. అనూష ఇటీవల బీహార్ లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో బుధవారం ఆమెను తన క్యాంపు కార్యాలయంలో అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతం పిల్లిగుండ్ల తండకు చెందిన రెడ్యా నాయక్ జ్యోతిల కూతురు అనూష.... క్రీడలపై ఉన్న మక్కువతో కఠోర సాధన చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందవచ్చునని అన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ భారతి ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూముల వేలంపాటను విరమించుకోకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 02**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ఆపాలని, విద్యార్థులు ప్రజా సంఘాల పై పెట్టిన కేసులను విరమించుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమము సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయము భూమి కేంద్రంగా సాగుతున్నది భూముల్లో పేదలు ఎర్ర జెండాలను పాతిన కార్యక్రమాలను చూశాము కానీ భూమిని పరిరక్షించాలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దని పోరాటాలు చేయడము అరుదుగా చూస్తాం రంగారెడ్డి జిల్లా సర్వేనెంబర్ 25 లో 400ఎకరాల భూమి ప్రభుత్వము అమ్మ వద్దని ప్రతిపక్ష పార్టీలతో పాటు విద్యార్థి సంఘాలు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నిస్సిగ్గుగా వేలం వేస్తోంది అని అన్నారు. వేలంపాట వేసి భూములను అమ్మడం వలన పర్యావరణ దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్ తరాల విద్యార్థులకు చదువుకోవడం కోసం భూమి లేకుండా పోతుందని ఆ భూములలో యూనివర్సిటీకి సంబంధించిన ఇతర పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆ భూమి పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ వేలంపాటను వెంటనే విరమించుకోవాలని ప్రతిపక్ష నాయకులపై విద్యార్థి సంఘాల నాయకులు పై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, దుడ్డల రామ్మూర్తి,భూక్యా హరి, రావుల రాజు, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, నక్క సైదులు, బానోతు వెంకన్న, చాగంటి భాగ్యమ్మ, గౌని




వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, ఎస్.కె రజాక్ ,ఇల్లుటూరి లాలయ్య, వాంక్డోత్ రమాదేవి, పంజాల ఉపేంద్ర, మందుల మహేందర్, పులుగుజు వెంకన్న, బానోత్ సేజ్జిరం,వంకుడోత్ హతిరం, బానోత్ శ్రీరామ్, ఎస్ఎఫ్ఐ నాయకులు బానోత్ సింహాద్రి, పార్టీ శాఖ కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు,ఆఫీసు కార్యదర్శి మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు..



# పేర్ల రవీందర్‌కు 5,000 ఆర్థిక సహాయం

**ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్2**

శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం సూరారం పద్మశాలి కుల బాంధవులకు పద్మశాలి సంఘం సభ్యుడైనటువంటి పేర్ల రవీందర్, సతీమణి స్వర్గస్తులయ్యారు తేదీ 27/02/2025 రోజున స్వర్గస్తులయ్యారు ఈ విషయం మన సంఘానికి సంఘ సభ్యులకు తెలియలేదు తెలిసిన వెంటనే సంఘ సభ్యులు పేర్ల రవీందర్ ఇంటికి వెళ్లి పరామర్శించి అతనికి మనోధైర్యాన్ని ఇచ్చి ఇకముందు మీకు మీ కుటుంబానికి అనుకోని సంఘటనలు వచ్చినప్పుడు మన సంఘ సభ్యులకు తెలుపగలరు. తెలిపినచో మా వంతు సేవా సహకారాలు ఎల్లప్పుడూ మన పద్మశాలి కుల బాంధవులకు ఎల్లవేళలా మేము అందుబాటులో ఉండగలము మన పద్మశాలి సంఘం తరపున 5,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కంది శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఆరు కొండ సుధాకర్ సంఘ సభ్యులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందుతున్న రామాచారి ఘనంగా సన్మానం

**దంతలపల్లి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 02**



మండల%శీ%లోని బిరిశెట్టి గూడెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల రామాచారి ఉద్యోగ విరమణ టిపిటిఎఫ్ జిల్లా,మండల శాఖ నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి బలాష్టి రమేష్, పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు..జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ.రామాచారి అంకితభావం క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేరు తన ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని, విద్యార్థులకు చేసిన సేవలు వెలికట్టలేవని,మంచి అడ్మినిస్ట్రేటర్ గా బిరిశెట్టి గూడెం పాఠశాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని అన్నారు.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి రవీందర్,చింతల సురేష్, నరసింహుల పేట అధ్యక్షులు క్రాంతి కుమార్, చిన్నగూడూరు ప్రధాన కార్యదర్శి వెంకట్రామ నరసయ్య, డి.నగేష్, బొమ్మ శ్రీను, మధాసు రాములు, మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి హఫిజార్, బి ఉమారాణి , జి నిర్మల, కే రమేష్, సిహెచ్ భిక్షం, భోగ సంపత్, సిహెచ్ నరసింహారావు, సాయి కృష్ణ,గుప్తా, పాషా,విజయ్, మానస, ప్రియాంక, రామయ్య ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మాయమాటలు చెప్పి మోసగించిన దొంగ బాబాలు అరెస్ట్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 02:**




మాయమాటలు చెప్పి మహిళ బంగారాన్ని అపహరించిన దొంగబాబాలను పోలీసులు అరెస్టు చేవారు. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాలు ప్రకారం.. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన ఆలేటి గణేష్, మోటం నాగరాజులు బాబా పేరిట అవతారం ఎత్తారు. ఇటీవల మహబాబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళకు తాము జ్యోతిష్యం చెబుతామని మాయమాటలు చెప్పారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు మంచి జరుగుతుందని ఆమెను నమ్మించారు. వారి మాటలు నమ్మిన ఆ మహిళ జ్యోతిష్యం వినేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో మత్తుమందుతో కలిపిన బొట్టుపెట్టి స్పృహ కోల్పోయేలా వారు చేశారు. తన చెవుల కమ్మలు, మాటీలు కలిపి వీటి విలువ రూ.24 వేలు ఉంటుంది. సదరు బంగారం వస్తువులను దొంగిలించి ఉడాయించారు. బాధితురాలు గత నెల పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బుధవారం నిందితులను నుంచి కమ్మలు, మాటీలను స్వాదీనం చేసుకొని సదరు దొంగ బాబాలను అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



### హాజరైన ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి

**పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 02**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజా ప్రతినిధులతో జరుపుకున్నారు.

బుధవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు ప్రజల గర్వించదగ్గ మహానుభావులలో ఒకరని, ఆయన జీవితంలోని గొప్ప త్యాగాలు, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు. పాపన్న జీవితం మనకు ధైర్యం, నిబద్ధత, న్యాయ పోరాటం వంటి విలువలను నేర్పుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను గుర్తించి, ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకొని, సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పాపన్న గౌడ్ గారి అభిమానులు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.